TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 38 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.01.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




## కేరళను చూస్తే అసూయ కలుగుతోంది: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆదివారం కేరళలోని అలెప్పీలో కేసీ వేణుగోపాల్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేసీ వేణుగోపాల్ ఎల్లప్పుడూ పేదల పట్ల, అణగారిన వర్గాల కోసం పోరాడుతూనే ఉన్నారని ప్రశంసించారు. అణిచివేతకు, అన్యాయానికి గురవుతున్న బాధితుల తరఫున గొంతుకగా నిలుస్తున్నారని అన్నారు. ఆయన కేరళ రాష్ట్రానికే కాకుండా యావత్ దేశంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ, ప్రత్యేకించి మహిళలు, పిల్లల న్యాయం కోసం, వారి అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతున్నారని చెప్పారు. 2006లో వేణుగోపాల్ ప్రారంభించిన పొంథువల్ (ఎంపీ) మెరిట్ అవార్డులకు దేశంలోనే చాలా ప్రత్యేకత ఉంది. 10వ తరగతి, 12వ తరగతి విద్యార్థినీ విద్యార్థుల్లో అత్యుత్తమ ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడానికి, వారిలో ఒక స్ఫూర్తిని నింపడానికి ఈ మెరిట్ అవార్డులు ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు. 'ఈ ఏడాది వందశాతం ఫలితాలను సాధించిన 150 పాఠశాలల్లో దాదాపు 3,500 లకుపైగా ప్రతిభ కలిగిన విద్యార్థులకు అవార్డులు అందిస్తున్నారు. దేశంలో విద్యకు, కేరళ రాష్ట్రానికి బలమైన సంబంధం ఉంది. దేశంలో వందశాతం అక్షరాస్యత సాధించిన తొలి రాష్ట్రం కేరళ. ఈ రాష్ట్రంలో అమలు చేస్తున్న వయోజన విద్యా కార్యక్రమం అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. కేరళ రాష్ట్రంలో విద్యా రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. 10వ, 12వ తరగతి తర్వాత.. సున్నా శాతం డ్రాప్ అవుట్స్ సాధించడమంటే అందులో ఆశ్చర్యమేమీ ఉండదు. విద్య అనేది మనకు లభించిన ఒక గొప్ప బహుమతి. విద్య అన్నది ఒక గొప్ప ఆయుధం. అదే అందరికీ గొప్ప శక్తి.. అని నేను చాలా బలంగా విశ్వసిస్తా. అలాంటి విద్యకు ప్రాధాన్యతనిస్తున్న దైవ భూమి కేరళ. అందుకే అందరితో పాటు నాకు కూడా కేరళను చూస్తే అసూయగా ఉంది' అని రేవంత్ రెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు.

## బలహీనవర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వడం బీఆర్ఎస్ కు ఇష్టం లేదు : సీఎం రేవంత్



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఆరునూరైనా రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్లు అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రెండోరోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లపై చర్చ మొదలవ్వగా.. రిజర్వేషన్ల అమలుపై సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు సోనియాగాంధీ తీవ్రంగా శ్రమిస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీకి తెలియకుండా తాను నిర్ణయం తీసుకోలేదని అసెంబ్లీ సాక్షిగా సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉందని, ఇప్పటికే ప్రధాని అపాయింట్ మెంట్ కోసం 5 సార్లు ప్రయత్నించామన్నారు. ప్రధానిపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ జంతర్ మంతర్ లో ధర్నా కూడా చేశామని, ఇతర రాష్ట్రాల వారు తమకు మద్దతిచ్చారు కానీ.. అక్కడే ఉన్న బీఆర్ఎస్ ఎంపీలు మాత్రం స్పందించలేదని విమర్శించారు. బలహీనవర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వడం బీఆర్ఎస్ కు ఇష్టం లేదన్నారు.బీసీ రిజర్వేషన్లకు రాష్ట్రంలో డెడికేటెడ్ కమిషన్ ను వేశామని చెప్పారు. బలహీన వర్గాలకు న్యాయం చేయాలని తాము ప్రయత్నిస్తోంటే బీఆర్ఎస్ అడ్డుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. ఉన్న అడ్డంకులన్నింటినీ తొలగించి ఆర్డినెన్స్ తీసుకొచ్చి గవర్నర్ కు పంపిస్తే.. గవర్నర్, గత సీఎంల మధ్య ఉన్న సాన్నిహిత్యం కారణంగానే బిల్లులు ఆగాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుపై తెరవెనుక లాబీయింగ్ జరిగిందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు అమలైతే తాను సంతోషంగా ఉంటానని మాత్రమే బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారని, తమ నాయకులైన కేసీఆర్, కేటీఆర్ ఈ బిల్లు అమలైతే సంతోషంగా ఉండరని చెప్పకనే చెప్పారన్నారు. ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్ల బిల్లు అమలుపై ఆరోపణలు చేయడం మాని.. సూచనలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి.. గంగుల కమలాకర్ ను కోరారు. ఎలాంటి సవరణలు లేకుండాబిల్లును ఆమోదించాలని సీఎం రేవంత్ తెలిపారు. అది కల్వకుంట్ల కుటుంబం కాదు.. ఎవరూకలవకుండా చూసే కుటుంబమని కేసీఆర్ ఫ్యామిలీపై కామెంట్స్ చేశారు. బలహీన వర్గాలకు న్యాయం జరగాలన్న చిత్తశుద్ధి కేసీఆర్ కు ఏ మాత్రమున్నా సభకు వచ్చేవారన్నారు.

## కామారెడ్డిలో పర్యటించిన కాంగ్రెస్ ఎమ్మెల్సీలు



కామారెడ్డి :అమృత్ తెలంగాణ: కామారెడ్డి లోని వరద బాధితులు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం ఆదుకుంటుందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ముంపుకు గురి అయిన కాలనీల్లో ఆమె కాంగ్రెస్ ఎమ్మెల్సీలతో కలిసి సందర్శించారు. కామారెడ్డిలో ప్రజలు వరదలతో అల్లాడుతుంటే బీజేపీ ఏం చేస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి ప్రశ్నించారు. ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ , బల్మూరి వెంకట్?, జిల్లా కలెక్టర్లతో కలిసి ఆదివారం కామారెడ్డి పట్టణంలో పర్యటించారు. పట్టణంలోని వరద ముంపునకు గురైన జీఆర్ కాలనీ , కౌండిన్య, హౌసింగ్ బోర్డు కాలనీల్లో పర్యటించారు. జీఆర్ కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి బాధితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వరదలకు గల కారణాలపై ఆరా తీశారు. వరదతో తీవ్రంగా నష్టపోయామని బాధిత కుటుంబాలు ఎమ్మెల్సీల బృందం ముందు కన్నీటి పర్యంతమయ్యాయి.వరదల్లో సర్వం కోల్పోయామని, ప్రాణాలతో బయట పడ్డామని ఆవేదనతో తన సమస్యలను వివరించారు. తమ విలువైన వస్తువులు, సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లు తడిసి ముద్దయ్యాయన్నారు. వరదల సమయంలో డాబాలు, ట్యాంకులపై ఎక్కి ప్రాణాలు కాపాడుకున్నామని ఆవేదన వెలిబుచ్చారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం ఆదుకుంటుందని విజయశాంతి బాధిత కుటుంబాలను ఓదార్చారు. జీఆర్ కాలనీలో దాదాపు రెండు గంటల పాటు విజయశాంతి పర్యటించారు. కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్?ను వరద నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ 2018 ఎన్నికల సమయంలో కామారెడ్డికి ప్రచారం నిమిత్తం వచ్చానని, అప్పుడున్న కామారెడ్డి, ఇప్పుడున్న కామారెడ్డిని చూస్తే బాధేస్తుందని ఎమ్మెల్సీ విజయశాంతి తెలిపారు. ఒక్కో ఆడబిడ్డ వారి పరిస్థితి చెబుతుంటే ఏం మాట్లాడాలో అర్థం కాలేదన్నారు. కాలనీ వాసుల పరిస్థితి చూసి కన్నీళ్లు వచ్చాయన్నారు. ప్రజల బాధ కళ్లారా చూశాక వారు అనుకున్న దానికన్నా ఎక్కువే ప్రభుత్వం ఇచ్చేలా చూస్తామన్నారు. ప్రజలు ఇంతలా అల్లాడుతుంటే బీజేపీ ఏం చేస్తోందని విజయశాంతి ప్రశ్నించారు.తెలంగాణలో 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలను ఇక్కడి ప్రజలు గెలిపించారని గుర్తు చేశారు. ఇలాంటి సమయంలో కేంద్రమే ముందుకు వచ్చి నష్టపరిహారం ఇస్తామని చెప్పాల్సిందని ఆమె పేర్కొన్నారు. బీజేపీ ప్రతినిధులను ప్రజలు గెలిపించింది జాలీగా కూర్చోవడానికి కాదని ఫైర్ అయ్యారు. స్థానిక ఎమ్మెల్యే తమకు ఇప్పటివరకు కనిపించలేదని కాలనీవాసులు చెబుతున్నారన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లుకు కేటీఆర్ మద్దతు..



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. మంత్రి సీతక్క పంచాయతీ రాజ్ లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. ఈ బిల్లుపై చర్చ ప్రారంభమవ్వగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పంచాయతీరాజ్ బిల్లులో రాజకీయ, సామాజిక స్థితిగతులు లేవన్నారు. గతంలో యూపీఏ ప్రభుత్వంలో తాము భాగస్వాములుగా ఉన్నామని గుర్తు చేశారు. బీసీల రిజర్వేషన్ బిల్లును అమలు చేయడం తమకు ఇష్టం లేదని సీఎం చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు.

రాష్ట్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ పెట్టాలని కేసీఆర్ సూచించారని కేటీఆర్ తెలిపారు. అలాగే బీసీలకు బీఆర్ఎస్ పార్టీ స్పీకర్, కౌన్సిల్ చైర్మన్ పదవులను ఇచ్చింది, బీసీని మొదటి అడ్వొకేట్ జనరల్ గా చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని తెలిపారు. తమ పార్టీలో 3 ప్రొటోకాల్ పొజిషన్లను బీసీలకే ఇచ్చామని స్పష్టం చేశారు. చట్టసభల్లోనూ రిజర్వేషన్లు ఇవ్వాలని తీర్మానం చేశామని పేర్కొన్నారు.

బీసీలకు న్యాయం జరగాలంటే రాజ్యాంగ సవరణ జరగాలని, 50 శాతం సీలింగ్ తీసేలా రాజ్యాంగ సవరణ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లపై సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే నాలుగుసార్లు మాట మార్చారని, సీఎం చిత్తశుద్ధి ఏ స్థాయిలో ఉందో ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. బీసీ సబ్ ప్లాన్ చట్టంపై చర్చ జరిపేందుకు సభ నిర్వహించాలని కేటీఆర్.. మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు. దీనికి స్పందించిన పొన్నం ప్రభాకర్.. కచ్చితంగా ఒకరోజు దీనిపై చర్చిస్తామని తెలిపారు.

## తెలంగాణ విద్యార్థులకు గుడ్‌న్యూస్




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు గుడ్‌న్యూస్. రేపటి నుంచి (సెప్టెంబర్ 1) రాగి జావ పంపిణీ చేయనున్నారు. ఈ పథకం ద్వారా విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని నివారించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివే సుమారు 18 లక్షల మంది విద్యార్థులకు ఈ రాగిజావ అందించనున్నారు. ఈ విద్యా సంవత్సరంలో కూడా శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ సహకారంతో ఈ పథకం అమలు చేయనున్నారు. రాగిజావ తయారీకి అవసరమైన రాగి పౌడర్, బెల్లం పౌడర్‌ను ఈ ట్రస్ట్ పాఠశాలలకు సరఫరా చేస్తోంది. ప్రతి గ్లాస్ రాగిజావ తయారు చేసి అందించినందుకు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌లకు (%బాం+%) రోజుకు 25 పైసల చొప్పున చెల్లించనున్నారు.ఈ పథకం కోసం ఏటా సుమారు రూ.35 కోట్ల నిధులు అవసరమని అంచనా వేశారు. ఇందులో 60 శాతం ఖర్చును శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ భరిస్తుండగా.. మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం అందిస్తుంది.

## కాళేశ్వరం నిర్మాణంలో తీవ్ర లోపాలున్నాయి: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో డ్యామ్‌కు, బ్యారేజీకి మధ్య తేడా పాటించకుండా ఘోరమైన తప్పిదాలకు పాల్పడ్డారని, దాని పర్యవసానమే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి కారణమని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన ఈ సంచలన విషయాలను వెల్లడించారు. జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) ఇచ్చిన నివేదికలోని అంశాలను ఆయన ప్రస్తావించారు.

ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాల వల్ల మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు గత 20 నెలలుగా పూర్తిగా నిరుపయోగంగా మారాయని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ఖజానాపై తీవ్రమైన ఆర్థిక భారాన్ని మోపిందని తెలిపారు. తెలంగాణ ఏర్పడినప్పుడు రూ.87,449 కోట్లతో ప్రారంభమైన కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయం, చివరికి రూ.1.47 లక్షల కోట్లకు చేరిందని విమర్శించారు. ఇంత భారీగా ఖర్చు చేసినప్పటికీ, కనీసం లక్ష ఎకరాలకు కూడా సాగునీరు అందించలేకపోయారని ఆయన అన్నారు.

వాస్తవానికి, వ్యాప్కోస్ నిపుణుల సూచన మేరకు ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును కేవలం రూ.38 వేల కోట్లతో పూర్తిచేసే అవకాశం ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం దాన్ని పక్కనపెట్టిందని ఉత్తమ్ గుర్తుచేశారు. 2019 నుంచి 2023 మధ్య కాలంలో కాళేశ్వరం నుంచి కేవలం 162 టీఎంసీల నీటిని మాత్రమే లిఫ్ట్ చేశారని, అంటే సగటున ఏడాదికి 20.2 టీఎంసీలు మాత్రమే వినియోగించారని గణాంకాలతో సహా వివరించారు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగని విధంగా మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం ఒక పెను విపత్తు అని మంత్రి అభివర్ణించారు. ఈ దుస్థితికి కారణమైన బీఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు ఎన్‌డీఎస్‌ఏ నివేదికను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గతంలో ఇదే బిల్లుకు ఆ పార్టీ మద్దతు తెలిపిందన్న విషయాన్ని ఆయన సభ దృష్టికి తీసుకొచ్చారు.

## చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని మోడీ భేటీ..




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని మోడీ భేటీ అయ్యారు. రెండు రోజులు పర్యటనలో భాగంగా తియాన్‌జిన్ చేరుకున్న మోడీ.. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్నారు. దీనికి ముందే అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య సహకారాన్ని పెంపొంచుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కాగా, 2018 తర్వాత ప్రధాని మోడీ చైనాలో పర్యటించడం ఇదే మొదటిసారి. భారత్, చైనా, రష్యా సహా 26 దేశాల అగ్రనేతలు పాల్గొనే షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సు తియాన్‌జిన్ నగరంలో జరుగనుంది. ఆది, సోమవారాల్లో జరుగనున్న ఈ సమావేశాలకు ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లు హాజరవుతున్నారు. ఇటీవల ట్రంప్ వివిధ దేశాలపై విధించిన సుంకాలతో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అశాంతి నేపథ్యంలో ఈ ఎస్‌సీవో సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సుంకాల బాధకు గురైన పలు దేశాల అధ్యక్షులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. సుంకాలతో బెదిరిస్తున్న అమెరికాకు ఈ సమావేశం ఎలాంటి సందేశం, హెచ్చరిక ఇస్తుందన్న అంశంపై అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## శాసనసభలో కాళేశ్వరం కమిషన్ నివేదిక



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణలో రెండో రోజు శాసనసభ సమావేశాలు కొనసాగుతున్నాయి. కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టింది. ఎమ్మెల్యేలకు పెన్‌డ్రైవ్‌లో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చారు. పురపాలక, పంచాయతీరాజ్ చట్టసవరణ బిల్లుతో పాటు అల్లోపతిక్ ప్రయివేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ బిల్లును ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టింది. తెలంగాణ పురపాలక చట్టం 2019 నిబంధన సవరణ బిల్లుపై శాసనసభలో చర్చ మొదలైంది. చర్చ జరుగుతున్నందున ఆర్డినెన్స్ కుదరదని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

## ఆగిపోయిన ఆరోగ్యసేవలు



కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల అమృత్ తెలంగాణ ఆగస్టు 31 ఆదివారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా, కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ జీరో అవర్ లో మాట్లాడుతూ, పొద్దున నుంచి ఆరోగ్యశ్రీ సేవలు ఆగిపోయాయని, ఇది బాధాకరమని తెలిపారు. ఎన్నికలప్పుడు ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుండి పది లక్షలు చేస్తామని గొప్పలు చెప్పారని, కనీసం ఇప్పుడు బిల్లులు కూడా ఇవ్వట్లేదని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి తనకు పూర్తి మద్దతిస్తున్నారని, అయినా పనులు ఎందుకు జరగట్లేదో అర్థం కావట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మెట్ పల్లి సామాజిక హాస్పత్రి పూర్తి చేయడానికి చాలా సార్లు ఆరోగ్య శాఖ మంత్రినీ కనిసినప్పటికీ ఒక్క ఇటుక కూడా పెట్టలేక పోతున్నారు అని,70శాతం పూర్తి అయిన పనులను పట్టించుకోక పోవడం బాధాకరమని,అది పూర్తి చేసి మెట్ పల్లి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని అన్నారు,

## జగిత్యాల జిల్లాలో కుక్కల దాడి 13 మేకల మృతి



కుక్కలు కరవడంతో చనిపోయిన మేకలు

జగిత్యాల అమృత్ తెలంగాణ ఆగస్టు 31 జిల్లాలో కుక్కల దాడులు కలకలం సృష్టిస్తున్నాయి. బుగ్గారం మండలం సిరికొండలో నక్క కొమురయ్య మేకల మందపై కుక్కలు దాడి చేయడంతో 13 మేకలు మృతి చెందాయి. ఈ ఘటనతో బాధితుడు కొమురయ్య తీవ్రంగా నష్టపోయాడు. స్థానికులు సమాచారం అందించడంతో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ సంఘటనా స్థలానికి వెళ్లి కొమురయ్యను ఓదార్చి, ?10 వేలు ఆర్థిక సహాయం అందించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా, కలెక్టర్ తో మాట్లాడి బాధితుడికి సహాయం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పలువురు వాపోతున్నారు.

## నీట మునిగిన పంటలను సందర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



పంటను పరిశీలిస్తున్న జువ్వాడి కృష్ణారావు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 31 ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి, కోమటి, కొండాపూర్ గ్రామాల్లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీరు నిండిపోవడంతో 39 గేట్ల నుండి నీరు వదలడంతో సాగుచేసిన మొక్కజొన్న, పసుపు, వరి పంటలు నీటమునిగిపోయాయి. ఈ పరిస్థితిని గమనించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గ్రామాలను సందర్శించి పంట నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. పంట పొలాల్లోకి వెళ్లి రైతులతో మాట్లాడి వారి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డబ్బా గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల నాణ్యత, వేగం, లబ్ధిదారుల సమస్యలపై విచారణ జరిపి, పేదలకు ప్రభుత్వం వాగ్దానం చేసిన ఇండ్లు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అమ్మకపేట గ్రామంలోని వినాయక మండపాలను సందర్శించారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, మండల అధ్యక్షుడు గూడా శ్రీకాంత్ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షుడు దూది గంగాధర్, బీసీ సెల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, యువ నాయకుడు దేశెట్టి జీవన్, మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, వీడీసీ చైర్మన్ జానశంకర్, తేలు రమేష్, పుప్పాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో అంబేద్కర్ కు ఘన నివాళులు.




నివాళులు అర్పిస్తున్న కార్యవర్గ సభ్యులు

జగిత్యాల అమృత్ తెలంగాణ ఆగస్టు 31జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం జరిగే అంబేద్కర్ స్మరణం కార్యక్రమంలో విశ్రాంత లేబర్ అధికారిపులి గోవర్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మద్దెల నారాయణ, కాయితి శ్రీనివాస్, కంటె అంజయ్య, ఆనంతుల కాంతారావు కూడా పాల్గొన్నారు

## గల్లంతు అయిన మాజీ జడ్పీటీసీ కుమారుడు శ్రీకర్ రెడ్డి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలు..



కోరుట్ల రూరల్ అమృత్ తెలంగాణ ఆగస్టు 31 జగిత్యాల జిల్లా మెట్ పల్లి మాజీ జెడ్పిటిసి కాటుపల్లి శ్రీనివాస్ రెడ్డి కుమారుడు శ్రీకర్ రెడ్డి పెద్దాపూర్ శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కాకతీయ కాలువలో పడి గల్లంతయ్యారు. ఐదు రోజులు గడుస్తున్నా ఆయన ఆచూకీ లభించలేదు. పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నా, ఎగువ ప్రాంతంలో వరద నీటి ప్రవాహం తగ్గకపోవడంతో గాలింపునకు ఆటంకం ఏర్పడుతోంది. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. పలువురు రాజకీయ ప్రముఖులు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్నారు.

## ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ కోకో ఆర్డినేటర్ల ఎన్నిక



చీమల రాజు,కనుక దినేష్

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 31 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ లో చీమల రాజు సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా, కనుక దినేష్ కోకో ఆర్డినేటర్ గా నియమితులయ్యారు. ఈ నియామకాలకు సహకరించిన జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అప్పగించిన పదవులను కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఉపయోగించుకుంటామని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాజు, దినేష్ పేర్కొన్నారు.

## రూవి లో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు



రువ్వి గణేష్ నిమజ్జనం సందర్భంగా

నిర్మల్ జిల్లా ముథోల్ ఆగస్టు 31 అమృత్ తెలంగాణ ముథోల్ మండలంలోని రూవి, గ్రామంలో ఘనంగా గణేష్ నిమజ్జనాన్ని గ్రామస్తులు భాజా భజంత్రీలతో నృత్యాలతో ఉల్లాస భరితంగా గణేష్ నిమజ్జనాన్ని నిర్వహించారు నిమజ్జన కార్యక్రమంలో మాజీ తాజా సర్పంచ్ గౌతమ్, ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జగిత్యాల జిల్లాలో పలు చోట్ల రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం.



దిష్టి బొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

జగిత్యాల అమృత్ తెలంగాణ ఆగస్టు 31 బీహార్లో ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి మాతృమూర్తి పై చేసిన అనుచిత వాక్యాలకు, ఆగ్రహంతో మెట్ పల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. పేద కుటుంబంలో జన్మించి, సామాజిక విలువలు నేర్పిన మాతృమూర్తిపై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని, ఆయనకు దేశం గురించి



జగిత్యాలలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం

తెలియదని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు. భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, బిజెపి జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండ్లు ఉన్నవారికే ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయి మాకు న్యాయం చేయండి మాజీ మంత్రి జీవన్ రెడ్డినీ కలిసిన పట్టణ ప్రజలు

జగిత్యాల అమృత్ తెలంగాణ ఆగస్టు 31జిల్లా కేంద్రంలోని మాజీమంత్రి జీవన్ రెడ్డినీ కలిసి డబల్ బెడ్ రూమ్ లిస్టులో వారి పేర్లు రాలేవని ఇండ్లు ఉన్నవారికి లబ్ధిదారి లిస్టులో పేర్లు వచ్చాయని మాకు న్యాయం చేయాలని జగిత్యాల పట్టణ ప్రజలు వినతిపత్రం అందజేసారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి సానుకూలంగా స్పందించి కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడారు ఆగస్టు 4 సోమవారం రోజున ప్రజావాణిలో అర్హులైన నిరుపేదలైన జగిత్యాల పట్టణ ప్రజలతో కలిసి అర్హులైన వారికి మరియు డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇందిరమ్మ ఇంటి స్థలం కోల్పోయిన వారిని గుర్తించి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కల్పించాలని వినతి పత్రం ఇచ్చాం కనీసం వాటిని వెరిఫికేషన్ చేయకుండా ఇండ్లు ఉన్నవారికి అనార్హులకు లిస్టులో అవకాశం



వినతి పత్రం అందజేస్తున్న పట్టణ ప్రజలు

కల్పించారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజావాణిలో వినతి పత్రం అందజేస్తే కనీసం వాటి వెరిఫికేషన్ లేదు అసలు జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ ఉందా లేదా అని అడిగారు కాంగ్రెస్ పార్టీ తరపున ఇచ్చిన అప్లికేషన్ వెరిఫికేషన్ తో పాటు అర్హులైన జగిత్యాల పట్టణ ప్రజలకి అవకాశం కల్పించాలని కోరారు అనంతరం కలెక్టర్ కు అర్హులైన వారికి అవకాశం కల్పించాలని లేఖ రాశారు

## నిజామాబాద్ ఎంపీ నిధుల మంజూరి పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

ఇబ్రహీంపట్నం అమృత తెలంగాణ ఆగస్టు 31 నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ నిధుల నుండి ఇబ్రహీంపట్నం గ్రామానికి మంజూరైనా 10,35,000/- రూపాయల నిధులకు భూమిపూజా చేసిన బీజేపీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి లింగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం గ్రామానికి ముదిరాజ్ రెండు సంఘాలకు 5లక్షలు గంగపుత్ర సంఘానికి 4లక్షలు గ్రామం పంచముఖి హనుమాన్ ఆలయం దగ్గర 1,35లక్షల నిధులు నిజామాబాదు ఎంపీ అరవింద్ ధర్మపురి నిధుల నుండి మంజూరు చేసాడని మండలం లో ఇంకా వివిధ గ్రామాలకు నిధులు మంజూరు చేసాడని అరవింద్ మాట ఇస్తే తప్పడని, మాట మీద నిలబడే నాయకుడని రానున్న స్థానిక ఎన్నికలలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, అన్ని స్థానలను బీజేపీ కైవసం చేసుకుంటుందని ఇబ్రహీంపట్నం జడ్పీటీసీ, ఎంపీపీ స్థానం గెలిపించి నిజామాబాదు ఎంపీ కి కానుకగా ఇస్తామని అన్నారు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజలకు ఇదేశం లో నిలవ నీడలేని ప్రజలు ఉండకూడదాని ప్రధానమంత్రి అవసయోజన పథకం అమలు చేసి ప్రతి పేద కుటుంబానికి ఇల్ల మంజురు చేసారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మర్చిపోయా ఇష్టం వచ్చినట్లు నాయకులు మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వనికి చిత్త శుద్ధి ఉంటే ఇచ్చిన హామీలు అమలు చేయాలి అన్నారు ప్రజల కోసం మాట్లాడని బిఆర్ఎస్ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర్ రావు ప్రతిపక్ష హోదాలో కూర్చునే హర్హత లేదని 10 సంవత్సరలు ప్రజలను మాయమాటలు చెప్పారని



భూమి పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు

ప్రజలు ఆ పార్టీ కి తగిన గుణపాఠం చెప్పారని రానున్న రోజులో తెలంగాణ లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్ర అభివృద్ధి చేసుందుతుందని ప్రజలందరూ బీజేపీ కి అండగా ఉండి బీజేపీ ఒకసారి అవకాశం ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమం జిల్లా నాయకులు శ్రీధర్ రెడ్డి మండలప్రధాన కార్యదర్శులు సుంచరణధీర్, వెంకటేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు గుండేటి సతీష్, మండల నాయకులు పుస్తె %శీ% రాజారెడ్డి, నరేందర్, మహేందర్, సురేష్, కిరణ్,మహేందర్, ముదిరాజ్ సంఘాల సభ్యులు, గంగపుత్ర సంఘ సభ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాలొగొన్నారు.

## తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ చలో హైదరాబాద్ కార్యక్రమం సందర్భంగా ముందస్తు అరెస్టు

### ప్రభుత్వం ముందస్తు సిఐటియు నాయకులను,ఆశాలను అరస్టు చేసినంత మాత్రాన ఉద్యమాలు ఆగవు సిఐటియు డిమాండ్

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ ఉట్నూరు మండల కేంద్రంలో రేపు జరిగే తెలంగాణ ఆశా వర్కర్ల చలో హైదరాబాద్ సందర్భంగా సిఐటియు నాయకులను ఆశలను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది అరెస్టులు చేసినంతమాత్రాన ఉద్యమాలు ఆగవు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాల్సిన ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయడం సరికాదు. ఆశల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని కరోనా సందర్భంగా ఆశాలు గ్రామాలలో తమ ప్రాణాలను లెక్కచేయకుండా సేవలందించారు ఆశలకు పని భారం పెట్టడం స్కూటం డబ్బాలు మోయించడం పనికి తగ్గ పారదోషకాలు ఇవ్వకపోవడం ఆశలు గ్రామాలలో గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అనేక సేవలందిస్తున్న ఆశాల సమస్యలు పరిష్కారం చేయాల్సిన ప్రభుత్వం సిఐటియు నాయకులను ఆశలను అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆశాల సమస్యలను పరిష్కారం చేయకపోతే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేస్తామని సిఐటియు ఆదిలాబాద్ జిల్లా కమిటీ తరఫున డిమాండ్ చేస్తున్నాము నిర్మల్ జిల్లా కడం మండలం కడం పరిధిలో పనిచేస్తున్న ఆశ




వర్కర్ ఆశలత ఆదిలాబాద్ రిమ్స్ కు గర్భిణీని రిమ్స్ లో డెలివరీ చేయించి వస్తున్న క్రమంలో ఉట్నూర్ బస్టాండ్ లో ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. గర్భిణీని డెలివరీ కోసము రిమ్స్ ప్రభుత్వ హాస్పిటల్ ఆదిలాబాద్ కు తీసుకెళ్లి ఇంటికి వస్తున్నా క్రమంలో పోనివ్వకుండా అరెస్టు చేయడం సరికాదు ఈ కార్యక్రమంలో ఆశా నాయకులు యమునా, యశోద, ఆశలత ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.

## వరద ప్రాంతాలను పర్యటించిన బత్తుల విశ్వంభర్




రైతులతో మాట్లాడుతున్న తాసిల్దార్ విశ్వంభర్

అమృత్ తెలంగాణ ఖానాపూర్ నియోజవర్గం న్యూస్ మండల్ లోని ఐదు గ్రామాల పర్యటించడం జరిగింది గ్రామాల యొక్క సమస్యలను ప్రజల నుండి తెలుసుకున్నారు కాకుండా వరద ప్రాంతం రైతులకు ప్రభుత్వ పరంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తాసిల్దార్ బత్తుల విశ్వంభర్ మీడియా తెలిపారు

## ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ జి నగేష్




ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తున్న అదిలాబాద్ ఎంపీ జి నగేష్ తాసిల్దార్ బత్తుల విశ్వంభర్ మరియు ఉపాధ్యాయ సంఘాలు నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గూడెం నగేష్ ఆదిలాబాద్ లోని W కన్వెన్షన్ హాల్ లో జరిగిన కంట నరసయ్య ఉపాధ్యాయుడు ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనీ ఉపాధ్యాయ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి ఛైర్మన్ సుహాసిని రెడ్డి తాసిల్దార్ బత్తుల విశ్వంభర్ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటి పెల్లి గంగాధర్ రావు (రాజు), మాజీ జడ్పటిసి కనక తుకారాం, జి.వి. రమణ, కనపర్తి చంద్రకాంత్, వామన్ గిత్తే తదితరుల ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నారు ఘనంగా ఉద్యోగ పదవి విరమణ చేశారు

## కుస్లీలో ఉచిత వైద్య శిబిరం

### పాల్గొన్న ప్రముఖ వైద్యులు డాక్టర్ దయాకర్ యాదవ్.....



వైద్యులను సన్మానిస్తున్న తాజా మాజీ సర్పంచ్ గ్రామస్తులు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఆగస్టు 31 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని కుస్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ దయాకర్ యాదవ్, డాక్టర్ స్రవంతి పాల్గొని వైద్య శిబిరంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్యము మందులు అందజేయడం తో పాటు రోగులకు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది గ్రామానికి వచ్చి వైద్యం అందించిన వైద్యులు చేసిన సేవలకు గ్రామ పెద్దలు మాజీ తాజా సర్పంచ్ బడుగరి స్వరూప భూమేష్, దత్తాద్రి, పటేల్, వెంకట్రావు పటేల్, తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు

## పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



జన్నారం: అమృత్ తెలంగాణ: కురుస్తున్న అధిక వర్షాలకు పంట నష్టపోయిన రైతులను వరద బాధితులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదుకుంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తెలిపారు. కుండపోత వానలతో అతలాకుతలమైన మండలంలో ఆదివారం ఆమె పర్యటించారు. తిమ్మాపూర్, గ్రామంలో యువరైతు దాసరి వెంకటేష్ కు సంబంధించిన 6 వరి పొలం రెండు ఎకరాల పత్తి గోదావరి వరదల్లో కొట్టుకుపోవడంతో రైతును పరామర్శించారు. రైతులకు బాసటగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాంపూర్, తపాలాపూర్ గ్రామాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో తిరిగారు. నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి బాధితులతో మాట్లాడారు. ప్రజలతో సమావేశామై వాళ్ల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇండ్లు కూలిపోయినోళ్లకు ఇందిరమ్మ ఇండ్లు, దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందజేస్తామని చెప్పారు. వరద ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం జిల్లాకు రూ.కోటి చొప్పున సీఎం రేవంత్ రెడ్డి మంజూరు చేశారు. వర్షాల వల్ల ఇండ్లు కూలిపోయినోళ్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. సుగుణక్క వెంట నాయకులు గుగ్లావత్ రవి రేగుంట ప్రదీప్, చిందం చంద్రయ్య,, కోవా శాంతయ్య, కనక వెంకటేష్, గుండా లచ్చయ్య, కోవా భూమయ్య, శంకరయ్య, జాడి రాజన్న, గోలకొండ రాజన్న, దాసరి వెంకటేష్, చిందం ముత్తయ్య, తపలాపూర్ గ్రామ అధ్యక్షుడు సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ నర్సయ్య, మామిడి శ్రీనివాస్, సత్తయ్య, ఉప్పు సత్తయ్య, పద్మారావు, సురక్షన్ తదితరులు ఉన్నారు.

## వరద పోయింది.. బురద మిగిలింది



ముధోల్ : అమృత్ తెలంగాణ: బాసర గోదావరి ఉధృతంగా గత నాలుగు రోజులుగా ప్రవహించింది. ఆదివారం ఉదయం వరకు క్రమక్రమంగా గోదావరి శాంతించింది. వరద పోయి బురద, చెత్తా మిగిలిందని పలువురు పెదవి విరుస్తున్నారు బాసర గోదావరి వరదతో బాసర ఆలయ పరిసరాల్లో ఉన్న నివాస గృహాలు, లాడ్జ్ లు నీట మునిగిన విషయం తెలిసిందే. గోదావరి ఉధృతి క్రమక్రమంగా తగ్గడం తో ఆదివారం బాసర వాసులు ఊపిరి పీల్చుకున్నారు. బాసర ఆలయ పరిసరాలు, పలు కాలనీలు యదావిధిగా సాధారణ పరిస్థితి నెలకొంది. కేవలం ఆలయం నుండి గోదావరి వైపు కు వెళ్ళే మార్గం లోతట్టు ప్రాంతం కావటంతో కోంతమేర నీళ్ళు ఉన్నాయి. బారీ స్థాయిలో నీళ్ళు చేరటంతో ఆ నీళ్ళు తగ్గిపోవడంతో ఆలయ పరిసరాలు, కాలనీలో ,భారీ స్థాయిలో చెత్త చెదారం, పాటు అక్కడక్కడా బురద మయంగా కనిపించింది . నీట మునిగిన ఇండ్లు, లాడ్జ్ నిర్వాహకులు తమ ఆవరణలో వరదతో ఏర్పాడ్డ బురద, చెత్త చెదారంను తోలగించి శుభ్రం చేసుకుంటున్నారు. వరద కు గురైన కాలనీలు, ఆలయ పరిసరాల్లో తక్షణమే పంచాయతీ సిబ్బంది పారిశుధ్య నివారణ కు చర్యలు తీసుకుంటున్నారు. దోమలు పెరిగిపోవడంతో పాటు పారిశుధ్య లోపం నెలకొనే సమస్య ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉండటంతో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఈ విషయంపై బాసర పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ గౌడ్ నవతెలంగాణ తో ఆదివారం మాట్లాడారు. పారిశుధ్య లోపం తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు .వరద తో పేరుకపోయిన చెత్తాచెదారాన్ని ఆదివారం ఉదయం నుండే పారిశుద్ధ కార్మికులు తొలగిస్తున్నారని తెలిపారు. సోమవారం కల్లా పారిశుద్ధ పనులు పూర్తి చేస్తామని చెప్పారు. దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలోనే మొదటి స్థానం

రాజన్న సిరిసిల్ల అమృత్ తెలంగాణ: పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక సొంత ఇల్లు ఈ చిరకాల స్వప్నం సాకారం దిశగా ప్రజా ప్రభుత్వం సహకారంతో అడుగులు వేగంగా పడుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా అందిస్తోంది ప్రభుత్వం. మొదటి దఫాలో ఇండ్లు పూర్తి చేసుకుంటున్న వారి బ్యాంకు ఖాతాల్లో రూ. కోటికి పైగా మంజూరు చేసి రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నది. ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచింది.

సొంత ఇల్లు నిర్మించుకోవాలని ప్రతి ఒక్కరి చిరకాల స్వప్నం. ఈ కల సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూపకల్పన చేసింది. మొదటి విడుతలో ఇంటి స్థలాలు ఉన్న వారికి రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు దశల్లో అందజేస్తున్నది. 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులలోపు ఇంటి నిర్మాణం చేసుకోవాల్సి ఉంటుంది. 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందు తుంది. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయి.

నిర్మాణాలకు ఇసుక ఉచితం

ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. నిర్మాణానికి అవసరమైన ఇసుక అందుబాటులో పెట్టి ఉచితంగా అందిస్తుంది. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి/ మున్సిపాలిటీల పరిధిలో వార్డ్ ఆఫీసర్స్ తమ తహసీల్దార్ దృష్టికి ముందస్తుగా తీసుకెళ్లాలి. ఇసుక ఉచితం.. రవాణా ఛార్జీలు నిర్మాణదారులు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే సిమెంటు, స్టీల్ ధరలు తగ్గించాలని ఆయా కంపెనీల యాజమాన్యాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చిస్తోంది. దీంతో లబ్ధిదారుల నిర్మాణ ఖర్చు మరింత తగ్గనుంది. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాలు, మెప్మా ద్వారా లక్ష రూపాయల రుణం అందించే ఏర్పాట్లు చేసింది.



11 మండలాల్లో మోడల్ హౌస్ లు

రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం, గదులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ముందుగా జిల్లాలోని ఆయా చోట్ల మోడల్ హౌస్ లు నిర్మించాలని ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలోని 11 మండలాల్లో మోడల్ నిర్మాణాలను మొదలు పెట్టారు గృహ నిర్మాణ శాఖా అధికారులు. ఆయా ఇండ్లు తుది దశకు చేరుకున్నాయి.

ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో జిల్లా ఫస్ట్

జిల్లాకు మొదటి విడుత కింద 1061 ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి అయింది. వీటిలో బేస్మెట్ లెవెల్ లో 105, రూఫ్ లెవెల్ లో 31లో ఉన్నాయి. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించు కుంటున్న లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని ఎవరి ప్రమేయం లేకుండా జమ చేసింది. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాజన్న సిరిసిల్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాకు మంజూరు అయిన 7862 ఇండ్లకు గాను 7828 అలాట్మెంట్ ఆర్డర్లు లబ్దిదారులకు అందజేశారు.

## పూర్తిగా ధ్వంసమైన వ్యవసాయ రోడ్డు

### .గోదావరి నది పుష్కర ఘాట్,లిఫ్ట్ ఇరిగేషన్ ఇంటెక్ వెల్ కు వెళ్ళే రోడ్డును నిర్మించాలి....

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల శ్రీనివాస్ అధికారులకు విన్నపం.....



భారీ వర్షాలకు పూర్తిగా ధ్వంసమైన వ్యవసాయ రోడ్డు



ఇరిగేషన్ ఇంటెక్ వేల్ కు వెళ్లే రోడ్డు పూర్తిగా ధ్వంసం



రోడ్డుపై నిలిచిన నీరు

నిర్మల్ జిల్లా ముధోల్: ఆగస్టు 31 అమృత్ తెలంగాణ ముధోల్ మండలంలోని ఆష్ట గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధ్వంసమైన వ్యవసాయ రోడ్లతో పాటు గోదావరి నది పుష్కర ఘాట్,నదికి ఆనుకుని ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ఇంటెక్ వెల్ కి వెళ్ళే దారిని సైతం నిర్మించాలని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు రావుల శ్రీనివాస్, ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అష్టా గ్రామంలో పంట పొలాలకు వెళ్ళే ప్రధాన రోడ్డు గోదావరి నదికి అనుకుని ఉండడంతో వరదకు పూర్తిగా ధ్వంసమై పంట పొలాల్లో నీరు చేరడంతో కొన్ని వందల ఎకరాల్లో చేతికొచ్చిన సోయాపంటతో పాటు పత్తి పంట సైతం నీట మునిగిందని తెలిపారు. గోదావరి నది నీరు సైతం ఇదే మార్గాన ఆయా పంట పొలాలకు పారుతూ సాగుకు నీరందేదని గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా పూడ్చుకుపోయిందని పేర్కొన్నారు. ఈ రోడ్డు వెంబడే రాకపోకలు కొనసాగిస్తూ ఎంతోమంది మత్స్యకారులు జీవనోపాధి కొనసాగించే వారని అలాంటి వారికి ఇపుడున్న పరిస్థితులు ప్రతికూలంగా మారడంతో వారి జీవనోపాధికి తీవ్ర నష్టం వాటిల్లిందని వెల్లడించారు. అదేవిధంగా ధ్వంసమైన పుష్కర ఘాట్,లిఫ్ట్ ఇరిగేషన్ ఇంటెక్ వెల్ కి వెళ్ళే దారి సైతం ధ్వంసం కావడం తీరని నష్టమేనని తెలిపారు. నీటి పారుదల శాఖ సిబ్బంది, ఉన్నతాధికారులు జరిగిన నష్టంపై నివేదిక తయారు చేసి సమస్య పరిష్కారానికి మార్గం చూపాలన్నారు .జరిగిన నష్టంపై మాజీ శాసనసభ్యులు,నియోజకవర్గ ఇంచార్జ్ నారాయణ రావు పటేల్,జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు,మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని నాయకులు రావుల శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో బొంగు సాయిలు, బొప్పారం ముత్యం రెడ్డి, గున్నక్కల పోషెట్టి, గొండ్ల పోశెట్టి,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## గణేశ్ ఉత్సవాలకు ముస్లింల విరాళం, పరస్పర గౌరవంతో ఆకట్టుకున్న గ్రామస్తులు.

### వెల్లి విరిసిన సోదర భావం కులాలు వేరైనా మనుషులు ఒకటి.....

నిర్మల్ జిల్లా నాందేడ్ జిల్లా/ఉమ్రి:అమృత్ తెలంగాణ: నిర్మల్ జిల్లాలోని నర్సాపూర్, జి నుంచి మహారాష్ట్రలోని ఉమ్రి గ్రామానికి వెళ్తన్న ముస్లిం సోదరులకు ఊహించని ఆహ్వానం లభించింది. దారిలో గణపతి మండపం వద్ద విరాళాలు సేకరిస్తున్న గ్రామస్తులు చూపిన ఆదరణ, గౌరవం అందరినీ ఆకట్టుకుంది. గణేశ్ ఉత్సవాల సందర్భంగా ఉమ్రి గ్రామంలోని స్థానికులు వినాయకుడి విగ్రహం ఏర్పాటు చేసి విరాళాలు సేకరిస్తున్నారు. ఈ మార్గం గుండా వెళ్తున్న వాహనాలను ఆపి, అందులో ఉన్న ప్రయాణికులను విరాళాలు ఇవ్వాల్సిందిగా కోరారు. వాహనంలో ఉన్న ముస్లిం సోదరులు స్వచ్ఛందంగా ఒక్కొక్కరు కొంత మొత్తం కలిపి గణపతి మండపానికి విరాళం అందజేశారు. ఈ విరాళాన్ని అందుకున్న గ్రామస్తులు సంతోషంతో వారిని వాహనం దిగి రావాల్సిందిగా కోరారు. వారంతా ముస్లింలని తెలుసుకుని ఆశ్చర్యపోయి, “మీరు ముస్లింలై ఉండి కూడా మా వినాయకుడికి విరాళం ఇచ్చారు” అంటూ స్నేహపూర్వకంగా, మర్యాదగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గణపతి మండపం విశిష్టతను, వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. అంతేకాకుండా, తమ ఆప్యాయతకు, కృతజ్ఞతకు చిహ్నంగా గణపతి మండపం నిర్వాహకులు ఆ ముస్లిం సోదరులందరికీ సంప్రదాయ కాషాయపు రంగు టోపీలు, కండువాలు బహుకరించారు. ఈ



వెల్లి వెరిసిన సోదర భావం గణేశుడికి విరాళాలు అందజేసిన ముస్లిం సోదరులు

అరుదైన గౌరవాన్ని పొందిన ముస్లిం సోదరులు గ్రామస్తుల మత సామరస్యాన్ని, సహృదయాన్ని మనసారా మెచ్చుకున్నారు. ఈ సంఘటన హిందూ-ముస్లింల మధ్య ఉన్న ఐక్యతను, పరస్పర గౌరవాన్ని చాటి చెప్పిందని ముస్లిమ్స్ సోదరులు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ యంఏ అజీమ్, షాజీద్ ఖాన్ , రైస్ ఖాన్, యండి జాబీర్, సయ్యద్ జమీల్ లాల, యండి వాజీద్ హైమద్, యండి రఫీ (బాబు) ఉన్నారు

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు నోముల భగత్



పెద్దవూర: అమృత్ తెలంగాణ: అనుముల మండలం హాలియా మున్సిపాలిటీకి చెందిన మస్న శ్రీకాంత్ -పుష్ప కుమారుడు ధ్రువకార్తికేయ మొదటి జన్మదిన వేడుకకు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణం అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి,మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, మాజీ మార్కెట్ డైరెక్టర్లు సురభి రాంబాబు, పొదిల్ల శ్రీనివాస్, 12 వ వార్డ్ ఇంచార్జి మాతంగి కాశయ్య,పట్టణం యూత్ అధ్యక్షులు పగడోజు సైదా చారి తదితరులు పాల్గొన్నారు.

# 15 క్వింటల్లా నకిలీ డిటర్జెంట్ స్వాధీనం – ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.

మహారాష్ట్ర తరలిస్తుండగా పట్టుబడిన నకిలీ డిటర్జెంట్.
ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్లో నలుగురిపై కేసు నమోదు. ముగ్గురి అరెస్టు.
స్వాధీనం చేసుకున్న డిటర్జెంట్ బహిరంగ మార్కెట్లో విలువ లక్ష రూపాయల పైచిలుకు
వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.




మీడియాతో మాట్లాడుతున్న అదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి

నిందితుల వివరాలు

A1) శివాజీ ఎన్ జవాలే (40) s/o నాందేవ్, చంద్రపూర్ మహారాష్ట్ర.

A2) రామ్రావు వన్కంటి ఇంగాలే (40) s/o వన్కంటి ఇంగాలే, జీవితి చంద్రపూర్ మహారాష్ట్ర.

A 3) రూపేష్ అగర్వాల్ (36) s/o బిమల్ అగర్వాల్, రాణి సతీష్ రోడ్డు అదిలాబాద్.

A4) అప్సక్ సలత్ s/o యూసఫ్ సలత్, అమరావతి. (పరారీ)

వివరాలలో

ఆదిలాబాద్ పట్టణానికి చెందిన రూపేష్ అగర్వాల్ అనే వ్యక్తి అమరావతి నుండి నకిలీ గడి డిటర్జెంట్ ను తీసుకువచ్చి ఆదిలాబాద్ మరియు మహారాష్ట్రలోని జివితి ప్రాంతానికి చెందిన వ్యాపారులకు అమ్మే క్రమంలో ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తామ్సి బస్టాండ్ ప్రాంతం నందు విశ్వసనీయ సమాచారం మేరకు ఆదిలాబాద్ టూ టౌన్ ఎస్సై విష్ణు ప్రకాష్ మరియు సిబ్బంది బొలెరో వాహనం నందు 60 బ్యాగులలో దాదాపు 15 క్వింటల్లా నకిలీ డిటర్జెంట్ ఒక కిలో ప్యాకెట్లను తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి పాత్రికాముఖంగా వివరాలను వెల్లడించారు. ఆదిలాబాద్ పట్టణంలో ఎలాంటి నకిలీ వాటిని చలామణిలో ఉన్న తగిన సమాచారాన్ని పోలీసు వ్యవస్థకు అందజేయాలని వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. కేసు నమోదైన నలుగురిలో ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఏ ఫోర్ నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, ఎస్సై విష్ణు ప్రకాష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణపతి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

పట్టణంలోని పలు గణపతి మండపాల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా ఎస్పీ.
యువతకు డీజే, లేజర్ లైట్లు, పేపర్ యంత్రాలపై నిషేధమని సూచన.
సరైన సమయంలో నిమర్జనం పూర్తి చేయాలని సూచన.
స్వయంగా గణపతి మండపాల వద్ద పాయింట్ బుక్కు పరిశీలన.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.




పూజ చేస్తున్న ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ స్వయంగా పట్టణంలోని పలు గణపతి మండపాల వద్ద పూజా కార్యక్రమాల నిర్వహించడం జరిగింది. అందులో భాగంగానే మొదటగా పట్టణంలోని సార్వజనిక్ గణేష్ మండల్, బుక్తాపూర్ నందుగల శ్రీ సాయి రాజ్ గణేష్ మండల్, రిమ్స్ నందు గల వినాయక మందిరాన్ని, ధోబి కాలనీ వద్దగల గణపతి మండపాలను సందర్శించి యువతకు పలు సూచనలు చేశారు. సీసీ కెమెరాల యొక్క ప్రాధాన్యతను తెలియజేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సరైన సమయంలో నిమర్జనం శోభాయాత్రను పూర్తి చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో డీజే లకు, లేజర్ లైట్లకు పేపర్లు చల్లే యంత్రాలకు అనుమతులు లేవని తెలియజేశారు. గణపతి మండపాల వద్ద గల పాయింట్ బుక్కులను పరిశీలించడం జరిగింది. గణపతి మండపాల వద్ద జిల్లా ఎస్పీని మండప కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించడం జరిగింది. వినాయక మందిరంలో ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, తదుపరి గోమాత సేవలో పాల్గొనడం జరిగింది.


ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు,కర్ర స్వామి, కే ఫణి ధర్, పోలీస్ సిబ్బంది, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు బొంపల్లి హనుమండ్లు, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ద్వారా వివాదాల పరిష్కారం: ఎస్సై శేఖర్ రెడ్డి

శంకరపట్నం :అమృత్ తెలంగాణ: శాంతియుతంగా మరియు చట్టబద్ధంగా వివాదాలను పరిష్కరించుకోవడమే లోక్ అదాలత్ ప్రధాన ఉద్దేశమని ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,శంకరపట్నం మండల కేంద్రంలోని ప్రజలు ఈ నెల 13న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌లో ప్రజలు రాజీపడదగిన కేసులను రాజీ చేసుకోవడం ద్వారా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.లోక్ అదాలత్ అనేది న్యాయపరమైన వివాదాలను వేగంగా, తక్కువ ఖర్చుతో పరిష్కరించే ఒక వేదిక. ఇది ఫిర్యాది, ముద్దాయి ఇద్దరికీ ఒక సువర్ణావకాశం. ముఖ్యంగా కుటుంబ కలహాలు, చిన్న చిన్న గొడవలు వంటి వాటిని కోర్టుల చుట్టూ తిరగకుండా సామరస్యంగా పరిష్కరించుకోవచ్చు.చిన్న కేసుల కోసం మీ జీవితాలను నాశనం చేసుకోకండి. ఒకే కుటుంబానికి చెందినవారు,



# కవ్వించి రెచ్చగొడుతున్న ఖిలాడీ గాళ్



మాస్ మహారాజా రవితేజ సరసన ఖిలాడీ చిత్రంలో నటించింది మీనాక్షి చౌదరి. తనదైన అందం నటనతో యువతరాన్ని మురిపించిన ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లోను అంతే స్పీడ్ గా ఉంది. నిరంతరం ఈ అందాల భామ వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. తాజాగా మరో హాట్ ఫోటోషూట్ మీనాక్షి సోషల్ మీడియాల్లో ప్రత్యక్షమైంది. మీనాక్షి ఈ ఫోటోగ్రాఫ్స్ లో టూ హాట్ గా కనిపిస్తోందంటూ బోయ్స్ కామెంట్లు చేస్తున్నారు. ఆమె అందానికి చలి జ్వరం ఖాయం! అంటూ ఫిదా అయిపోతున్నారు. మీనాక్షి తదుపరి హిట్ లో నటిస్తోంది. అలాగే కొలై అనే సినిమాలోను కథానాయికగా కనిపించనుంది. ఈ రెండు సినిమాల్లోను గ్లామర్ ఆవిష్కరణతో పాటు నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లో నటిస్తోందని సమాచారం. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుస చిత్రాలకు సంతకాలు చేస్తోంది. ఇరుగు పొరుగు భాషల్లోను లక్ చెక్ చేసుకుంటోంది. ఇక స్కిన్ షోకి ఏమాత్రం అభ్యంతరం చెప్పని మీనాక్షి ఫోటోషూట్లలోను అస్సలు తగ్గడం లేదు. పెద్ద తెరపై పెదవి ముద్దులకు అభ్యంతరం చెప్పనని స్టేట్ మెంట్ ఇచ్చిన ఈ భామకు అవకాశాలిచ్చేందుకు మన దర్శకహీరోలకు ఆసక్తి పెరిగింది. డార్లింగ్ ప్రభాస్ సరసన సలార్ లో నటించే అవకాశం ఉందని కథనాలొచ్చినా ఎందుకనో ఆ ఛాన్స్ మిస్సయ్యింది. కానీ భవిష్యత్ లో అగ్ర నాయికగా ఎదిగేందుకు అవసరమైన అన్ని క్వాలిటీస్ ఈ అమ్మడిలో దండీగా ఉన్నాయని ట్రేడ్ విశ్లేషిస్తోంది. మోడల్ కం నటి మీనాక్షి అందాల పోటీ టైటిల్ హోల్డర్. ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీలో హర్యానా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. అక్కడ ఆమె మిస్ గ్రాండ్ ఇండియాగా కిరీటాన్ని పొందింది. చౌదరి మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. 1వ రన్నరప్ గా కిరీటాన్ని పొందింది. 2021లో తెలుగు చిత్రం ఇచ్చుట వాహనములు నిలుపరాదు తో తెరంగేట్రం చేసింది. మొదటి సినిమాతోనే ఆకట్టుకున్న ఈ బ్యూటీకి అవకాశాల పరంగా కొదవేమీ లేదు. అయితే సెలక్టివ్ గా కెరీర్ ని ముందుకు నడిపిస్తోంది.

# చిరు-ఓదెల ప్రాజెక్ట్.. నాని కామెంట్స్ విన్నారా?



దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఇంకా సెట్స్ పైకి వెళ్లని ఆ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అనౌన్స్మెంట్ తోనే చిరు- ఓదెల- నాని ప్రాజెక్ట్ పై ఫ్యాన్స్, ఆడియన్స్ వేరే లెవెల్ లో అంతా హోప్స్ పెట్టుకున్నారనే చెప్పాలి. అయితే ఆ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందోనని అంతా వెయిట్ చేస్తున్నారు. సినిమా ఎలా ఉండనుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మూవీ అప్డేట్స్ రావడం లేటు.. సోషల్ మీడియాలో అంతా వైరల్ చేస్తున్నారు. తాజాగా నాని.. తన అప్ కమింగ్ మూవీ హిట్-3 ప్రమోషన్స్ లో ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నారు. విజయ్ దేవరకొండ ప్యారడైజ్ మూవీ తర్వాత చిరంజీవి ప్రాజెక్టు పనులు స్టార్ట్ అవుతాయని నాని తెలిపారు. ప్యారడైజ్ మూవీ షూటింగ్ మరికొద్ది రోజుల్లో మొదలవుతుందని చెప్పారు. మెగాస్టార్ సినిమాను 2027లో విడుదల చేస్తామని వెల్లడించారు. సినిమాకు సంబంధించిన అన్ని అప్డేట్స్ మరికొద్ది రోజుల్లో ఇస్తామని నేచురల్ స్టార్ పేర్కొన్నారు. సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యాక.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, టైటిల్ వంటి మరిన్ని అప్డేట్స్ ను తప్పకుండా ఇస్తామని అన్నారు. అదే సమయంలో తాను చిన్నప్పటి నుంచి సత్యం థియేటర్ వద్ద చిరంజీవి సినిమా పోస్టర్స్ పెరిగానని చెప్పారు. ఆయనంటే తనకు మాటల్లో చెప్పలేని అభిమానముందని వెల్లడించారు. అదే సమయంలో ఇప్పుడు మెగాస్టార్ సినిమాకు నిర్మాతకు వ్యవహరిస్తుంటే.. ఒక బయోపిక్ తీస్తున్న ఫీలింగ్ కలుగుతుందని నాని అన్నారు. ఎప్పుడూ ఆ మూవీ కోసమే ఆలోచిస్తున్నానంటూ చెప్పారు. ఫ్యాన్ బాయ్ మూమెంట్ కోసం ఈగర్లీ వెయిటింగ్ అని తెలిపారు. దీంతో నాని కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. అయితే చిరంజీవి-శ్రీకాంత్ మూవీ స్టార్ట్ కావడానికి ఇంకా చాలా సమయం పడుతుంది. వచ్చే ఏడాది షూటింగ్ మొదలు కావచ్చు. కానీ నాని మాత్రం ఆ ప్రాజెక్ట్ పై ఫుల్ ఫోకస్ పెట్టినట్లు క్లియర్ గా తెలుస్తోంది. ఎంతైనా ఫ్యాన్ కదా అందుకేనేమో. మరి ఆ సినిమా ఎప్పుడు మొదలవుతుందో.. ఎప్పుడు వస్తుందో.. ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# అనుపమని పట్టించుకోరేంటి..? అదేంటి ఎందుకలా అంటే..



కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది అందాల అనుపమని టాలీవుడ్ లో పట్టించుకునే వారు కరువయ్యారు. అదేంటి ఎందుకలా అంటే.. కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది. అనుపమలోని ఈ మేకోవర్స్ కొంతమంది ఫ్యాన్స్ కి నచ్చినా కొంతమందికి మాత్రం రుచించలేదు. అయినా సరే ఒకసారి ఇష్టపడ్డాక తప్పదు కదా అనుకుంటూ ఆమెని అభిమానిస్తూ వచ్చారు. అదేంటో అందం అభినయం రెండు ఉన్నా కూడా అంపమకి లక్ కలిసి రాలేదు. తెలుగులో సినిమాలు చేసినా కూడా స్టార్ స్టేటస్ అందుకోలేదు. కెరీర్ లో సినిమాలు పడుతున్నా కొద్దీ స్టార్ హీరోలతో నటించే ఛాన్స్ అందుకోవాలి. కానీ అమ్మడి గ్రాఫ్ పడిపోతూ యువ హీరోలతో నటించే పరిస్థితి వచ్చింది. అఫ్కోర్స్ ఆ సినిమాలు కూడా పాపులారిటీ తెచ్చే ఛాన్స్ ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆశించిన స్థాయిలో క్రేజ్ తెచ్చుకోలేదు. లాస్ట్ ఇయర్ తెలుగులో ఈగల్, టిల్లు స్క్వేర్ సినిమాలు చేసింది అమ్మడు. టిల్లు స్క్వేర్ సూపర్ హిట్ పడినా కూడా అమ్మడికి తర్వాత పెద్దగా ఛాన్స్ లు రాలేదు. ప్రస్తుతం అమ్మడు పరదా సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తో ఆడియన్స్ లో ఆసక్తి కలిగేలా చేశారు. ఇక మరోపక్క కోలీవుడ్ స్టార్ చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ తో బిసన్ అనే సినిమా చేస్తుంది అమ్మడు. లాక్ డౌన్ అనే సినిమా కూడా చేస్తుంది అనుపమ. మలయాళంలో కూడా పెట్ డిటెక్టివ్ సినిమా చేస్తుంది అనుపమ. దానితో పాటు జె.ఎస్.కె ట్రూత్ షల్ ఆల్వేస్ అనే సినిమా చేస్తుంది. తమిళ, మళయాళ భాషల్లో పర్వాలేదు కానీ తెలుగులో మాత్రం అనుపమని పట్టించుకోవట్లేదు. రీసెంట్ గా డ్రాగన్ సినిమాతో తమిళంతో పాటు తెలుగులో కూడా సక్సెస్ అందుకుంది అనుపమ పరమేశ్వరన్. ఐతే టాలీవుడ్ లో అమ్మడికి ఛాన్స్ లు రాకపోవడానికి కారణం ఏంటన్నది తెలియట్లేదు. ఏది ఏమైనా అనుపమ విషయంలో తెలుగు మేకర్స్ ఏం ఆలోచిస్తున్నారు

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# దిశ స్టైలిష్ లుక్ ఎలివేషన్ సో హాట్!



దిశా పటానీ టెంప్టింగ్ ఫోజుల గురించి చెప్పాల్సిన పనిలేదు. యువతలో నిత్యం అమ్మడి హాట్ ఫోజులు హాట్ టాపిక్. డిజైనర్ సహా అల్ట్రా మోడ్రన్ బ్యూటీగానూ అమ్మడు అగ్గి రాజేస్తుంది. ఇటీవలే మిర్రర్ సెల్ఫీలో బ్యూటీ ఓ రేంజ్ లో సెగలు పుట్టించింది. తాజాగా అమ్మడి న్యూ లుక్ ఒకటి నెట్టింట కుర్రాళ్లలో గుబులు రేపుతుంది. స్టైలిష్ బ్రాండెడ్ జీన్స్ పై బ్లాక్ కలర్ స్కిన్ టైట్ వేర్ లో అగ్గిరాస్తుంది. చినుగుల జీన్స్ చుట్టూ గోల్డ్ కలర్ చైన్ న్యూవేర్ ని మరింత ఫోకస్డ్ గా ఎలివేట్ చేస్తోంది. అమ్మడి స్కిన్ టోన్ ని టాప్ మరింత ఆకర్షణీయంగా మలిచింది. అమ్మడి క్లీవేజ్ అందాలు.. ఆ నడుం ఒంపు సొంపులు కుర్రాళ్లకి కునుకు లేకుండా చేస్తున్నాయి. రెండు చేతులు పైకెత్తి..ఆ నడుముని కాస్త 45 డిగ్రీలు బెండు చేసిన ఫోజు వావ్ అనిపించలే. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. దిశ అభిమానులు ఆ అందాన్నితనివి తీరా చూసి ఆస్వాదిస్తున్నారు. ఇక కామెంట్ల వర్షానికైతే కొదవలేదు. ఎవరి స్టైల్లో వారు చెలరేగుతున్నారు. ఇక అమ్మడి కెరీర్ విషయానికి వస్తే 'లోఫర్' తర్వాత బాలీవుడ్ లో బిజీ అయిన సంగతి తెలిసిందే. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లు అందుకుని దూసుకుపోతుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com